# దివోదాసు

# లోకసంచారి

(ఘుమక్కడ్ శాస్త్రం)



రాహుల్ సాంకృత్యాయన్

అనువాదం

ఆలూరి భుజంగరావు

# దివోదాసు

(నవల)

# లోకసంచారి

(ఘుమక్కడ్ శాస్త్రం)

## రాహుల్ సాంకృత్యాయన్

అనువాదం

**ఆలూరి భుజంగరావు**

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

విజయవాడ

**DIVODASU- LOKASANCHARI** - ***Rahul Sankrityayan***

ప్రచురణ నెం. : 2350/1524 - 2*R*
ప్రతులు : 1000
3వ ముద్రణ : నవంబర్, 2015
టైటిల్ డిజైన్ : గిరిధర్

**గత ముద్రణలు :**
1991,1993.

**© విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ.**

**వెల : ₹ 160/-**

**ప్రతులకు**

**విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్**
33-22-2, చంద్రం బిల్డింగ్స్
చుట్టుగుంట, విజయవాడ-520 004
ఫోన్ : 0866-2430302
Email : vphpublish@gmail.com

**విశాలాంధ్ర బుక్‌హౌస్**
విజయవాడ, విశాఖపట్నం,
అనంతపురం, గుంటూరు
తిరుపతి, కాకినాడ, ఒంగోలు
శ్రీకాకుళం, కడప, విజయనగరం

**హెచ్చరిక :** ఈ పుస్తకంలో ఏ భాగాన్నైనా పూర్తిగా కానీ, పాక్షికంగా కానీ కాపీరైట్ హక్కు కలిగినవారి నుండి లేక ప్రచురణకర్తల నుండి ముందుగా రాతపూర్వక అనుమతి పొందకుండా ఏ రూపంగా వాడుకున్నా కాపీరైట్ చట్టరీత్యా నేరం.

**ముద్రణ : విశాలాంధ్ర విజ్ఞాన సమితి ముద్రణాలయం – విజయవాడ**

# ముందుమాట...

మహాపండిత రాహుల్ సాంకృత్యాయన్‌ను గురించి తెలుగు పాఠకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరంలేదు. ఆయన రచనలు "వోల్గా నుంచి గంగాతీరము, సింహసేనాపతి, విస్మృత యాత్రికుడు, ఋగ్వేద ఆర్యులు, జయయౌధేయ, దివోదాసు, లోకసంచారి, మధురస్వప్నం, వైజ్ఞానిక భౌతికవాదం, విశ్వరూపం, మధుపురి, ప్రాక్పశ్చిమ దర్శనాలు" ఇప్పటికే పలుమార్లు ముద్రించబడి చెల్లిపోయాయి. ఈ రచనలన్నింటిని తిరిగి ముద్రించాలని విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంకల్పించింది. ఆ సంకల్పంలో భాగంగానే వినమ్రతతో ఈ పుస్తకాలను తెలుగు పాఠకుల ముందుంచుతున్నాం.

రాహుల్జీ మహాపండితుడే గాక "త్రిపీఠికాచార్యుడు"–మార్క్సిస్టు మేధావి, స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్టు ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న కార్యకర్త. పలుమార్లు జైలుకెళ్ళాడు. తన జైలుజీవిత కాలంలోనే రచనా వ్యాసాంగానికి ప్రణాళిక వేసుకున్నాడు. ఆ తర్వాత రైతుసంఘ నిర్మాణంలోనూ, పోరాటాల్లోనూ పాల్గొంటూనే గ్రంథరచనకు పూనుకొన్నాడు. తన జైలుజీవిత కాలంలో తోటి కామ్రేడ్స్‌కు పాఠాలు చెప్పేవారు.

భారతదేశంలోని మార్క్సిస్టు మేధావులను ప్రత్యేకించి ఉత్తర భారతంలోని మేధావులను ఆయన తాత్విక చింతన ప్రభావితం చేసింది. స్వీయానుభవం, స్వీయపరిశీలన, అధ్యయన ప్రాతిపదికగా ఆయన రచనలు సాగాయి. మార్క్సిస్టు గతితర్కాన్ని ఆయన ఆలోచనలకు అనుగుణంగా భారతదేశ చరిత్రకు, తాత్విక ధోరణులకు అనువర్తింపచేశాడు.

**"మానవజాతి ప్రగతిపథంవైపు సాగించిన ప్రతి అడుగూ రక్తతర్పణంతోనే సాగింది. నర రక్తం ఇంతగా ప్రవహించడానికి అన్ని మతాల ధర్మాచార్యులే కారణం; వారే బాధ్యులు. ఏ ఒక్క మతము, ఏ ఒక్క మతాచార్యుడు గర్వించవల్సింది ఏమీలేదు"** అని చారిత్రక ఆధారాల రీత్యా తన రచనల ద్వారా ఆయన రుజువు చేశాడు. ప్రస్తుత రాజకీయ, సామాజిక వాతావరణంలో రాహుల్జీ పుస్తకాల పఠనం అత్యంత అవశకం.

ఆ మహాపండితుని రచనలనన్నింటినీ తిరిగి ముద్రించి తెలుగు పాఠకుల ముందుంచుతున్నందుకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ గర్వపడుతున్నది.

అభివందనాలతో

**గడ్డం కోటేశ్వరరావు**
సంపాదకుడు
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

విజయవాడ,
1–10–201

# దివోదాసు

(నవల)

# 1. సప్తపురాల విధ్వంసం

"సప్త యత్పురః శర్మ శారదీర్ద్దత్ దాసీః"

(క్రీస్తు పూర్వం 1220 సం.)

సప్తసింధు (పంజాబ్)లో వేసవిలో ఎండలూ భరించలేము; చలికాలంలో చలినీ భరించలేము. అయినా గ్రీష్మంతో పోల్చిచూస్తే శరత్తు ఎంతో నయం అనిపిస్తుంది. సప్తసింధులోని ఆర్యులు శరదృతువును చాలా ఆహ్లాదకరమైన ఋతువుగా భావిస్తుంటారు: జీవితానందాన్ని సంపూర్ణంగా, సంతృప్తికరంగా అనుభవించడం అక్కడి ఆర్యుల ఆశయం. అందుకవసరమైన సాధనలూ, అవకాశాలు కూడా ఉన్నాయి వారికి. ఆర్యుల ముఖ్యవృత్తి పశుపాలన. పశువులే వాళ్ళకు ప్రధానమైన ధనం! చెదురుగా, అక్కడక్కడా వ్యవసాయం కూడా చేస్తూ ఉంటారు. ఆర్యులు ఎక్కువగా తమ ఆహారానికి పశువుల మీద ఆధారపడుతూంటారు. కాకపోతే వ్యవసాయం వలన ఏ కొద్దిగానో యవధాన్యం[1] పండిస్తూంటారు. ఈ యవలతో పేలపిండి[2] అపూపా[3] లనూ చేసుకుంటూ ఉంటారు.

ఆర్యులు తమ పశుధనాభివృద్ధినీ, రక్షణనూ సదా కోరుతూ వుంటారు. తమ వాంఛితాన్ని ఇలా వ్యక్తపరిచేవారు. (1/45/6 ఋగ్వేదం) "మా స్త్రీ – పురుషులకు,

---

1. **యవలు** : ఇవి గోధుమ జాతికి చెందినవి. గోధుమ కంటె కొంచెం ముదుకగా వుంటాయి. ఉత్తర హిందూస్థానంలో ఈ పంట పండుతుంది. మన ఆంధ్రదేశంలోనూ కర్నూల్ జిల్లాలోని కొన్ని భాగాల్లో యవల్ని పండిస్తుంటారు.

2. మన ఆంధ్రదేశంలోనూ, మొన్న మొన్నటి వరకూ జొన్నా, రాగులతో 'పిండి'ని చేసుకుని నిలవ పెట్టుకునేవారు. ప్రయాణాల్లో బ్రాహ్మణులు ఆదిగా గల అగ్రవర్ణాల వారు కూడా 'పిండి'లో బెల్లం కలుపుకుని, ఉప్పు మజ్జిగ కలుపుకొని తింటుంటారు.

3. **అపూపాలు** : రొట్టెలు. అపూపాలకు అపభ్రంశంగా తెలుగువారు బియ్యపు పిండితో చేసిన చిన్న చిన్న బూరెలను అప్పాలంటారు.

గుర్రాలకు, గొర్రెలకు, మేకలకు, ఆవులకు – శుభ సమృద్ధులు చేకూరుగాక!” ఈ పశువుల్నే ఆర్యులు ప్రాణప్రదంగా మేపుకునేవారు. ప్రతి గృహస్తూ విధిగా కొన్ని వందల పశువుల్ని కలిగి ఉంటాడు. మహారాజుకూ, సాధారణ గృహస్తుకూ వ్యత్యాసం అట్టే ఉండదు. పశుధనం అపరిమితంగా ఉంటుంది మహారాజువద్ద! ఒక్కో రాజుకు వేల సంఖ్యలో ఉంటాయి పశువులు.

అప్పటికి మూడు శతాబ్దాల క్రితం ఆర్యులు పణిజాతి[1] ప్రజల సమృద్ధమైన నగరాల నెన్నింటినో జయించారు. అయినా, వాళ్ళకు నగరవాసంమీద అంతగా ఆసక్తిలేదు. ఆర్యులకు అరణ్యాల్లోనూ, వ్యవసాయ క్షేత్రాల్లోనూ స్వచ్ఛందంగా జీవితాన్ని గడపడం యిష్టం. కనుక వారు శతాబ్దాల క్రితమే అనేక నగరాలను జయించినప్పటికీ నగరవాసులు కాలేకపోయారు. గ్రామవాసమూ వారికి అంతగా నచ్చదు. (కథాకాలం నాటికి 'గ్రామ' శబ్దం కొన్ని కుటుంబాల సమూహానికి మాత్రమే వర్తించేది). పంట భూముల సమీపంలో చిన్ని చిన్న యిండ్లు నిర్మించుకునేవారు. కానీ, ఏ ఒక్క ఇంటిలోనో స్థిరంగా నివసిస్తూ, వందల సంఖ్యలో వున్న తమ పశువుల్ని మేపుకోవడం సంభవంకాదు. కనకనే ఆర్యులు నిరభ్రాకాశం క్రింది సువిశాలమయిన భూమే తమ నివాసంగా భావించేవారు.

వర్ష ఋతువు యితర ఋతువులన్నిటికంటె కష్టమయిందిగానూ, భయోత్పాతాన్ని కలిగించేదిగానూ వుండేది. వర్షాకాలంలో సప్తసింధువులే (నదులు) కాక ఇతర అనేక

---

1. ఈ పణిజాతినే నాగజాతి అని, ఫణిజాతి అని కూడా అంటూ ఉంటారు. వీరు ద్రావిడులకు పూర్వులు. వీరికి సముద్రయానంలో గొప్ప నేర్పు ఉంది. ఆ రోజుల్లో వీరు సముద్రుడి మీద దాదాపుగా ఏకాధిపత్యాన్ని కలిగి వుండే వారని చెప్పవచ్చు. అందువల్లనే అనుకుంటాను, మన పూర్వ కవులు పాతాళలోకాన్నొకదాన్ని సృష్టించి, వీళ్ళను పాముల్నీ, జెర్రుల్నీ చేసేశారు. భారత రచనా కాలానికి, ఈ జాతికి, ఆర్యజాతికి రక్తసంబంధం కూడా ఏర్పడ్డది. అర్జునుడు భూప్రదక్షిణం చేయడానికి వెళ్ళిన సందర్భంలో, అతడిని మోహించి, సముద్ర మధ్యంలో వున్న తన అంతఃపురానికి తీసుకు వెళ్ళిన భుజంగమ రాజకన్య ఉలూచి ఈ పణిజాతి స్త్రీయే; అన్యజాతి కారణంగా అర్జునుడు అభ్యంతరం చెప్పే పద్యాన్ని, చేమకూర వేంకటకవి 'విజయ విలాసం'లో నుండి ఇక్కడ వుదహరిస్తున్నాను.

“అనిన ఫణిజాతి నీ, వేను మనుజజాతి! నన్యజాతి ప్రవర్తించు టర్హమగునె!
ఏల ఈ కోర్కియనిన, రాచూలికనియె! జిలువచెలువంపు పల్కుల జిలువ చెలువ”

ఈ ఉలూచే అర్జునుడికి ఇలావంతుణ్ణి కంటుంది.

నదులూ, కాలువలూ, జలాధిక్యత వలన పొంగి భయంకరమైన వరదలకు కారణమయ్యేవి. ఈ వరదల్లో ఆర్యుల ఇండ్లూ, పశువులూ కొట్టుకుపోయేవి. ఇండ్లు పోయినందుకు వారేమీ బాధ పడేవారు కాదు; కాని పశువులు పోతేమాత్రం ఆర్యులు బహు చింతపడేవారు. ఏ ఉత్పాతాలూ సంభవించకుండా వుండడానికి ఆర్య పురోహితుడు సదా ఇంద్రుణి, పర్జన్యుణి (వరుణుణ్ణి) స్తుతిస్తూంటాడు; వాళ్ళ కొరకు సోమ (భంగు) హోమాలను సిద్ధపరుస్తూంటాడు. ఎంత సోమ హోమాలనర్పించినా, దేవతలు మానవులకు వశ్యులై మనోగతాన్ని నెరవేరుస్తారనే విశ్వాసం కల్గేది కాదు! ఒక వైపు వర్షాలు భూమాతకు మనోజ్ఞమైన హరిత వసనాన్ని కట్టబెట్టేవి. ఎటుచూసినా పశువుల మేతకు నిలువెత్తున పెరిగిన పసిరిక కలకల్లాడుతూ కనిపించేది. మరోవైపున వరుణ దేవుడి క్రుద్ధనేత్రాలు భయంకరమైన దృశ్యాన్ని కండ్లక్కడుతూ ఉండేవి. ఏ క్షణాన వరుణ దేవుడికి కోపం వస్తుందో, నదీనదాలన్నీ ఏకమై ప్రళయాన్ని సృష్టిస్తాయో, ఎవరికి తెలుసు?

గ్రీష్మ ఋతువులో ఇక వరుణ దేవుడి భయం లేదు. కానీ, వైశాఖ, జ్యేష్ట మాసాల్లో ఎండలు మహోగ్రరూపాన్ని దాల్చేవి. ఉన్ని వస్త్రాలూ, చర్మ కంచుకాలూ చెమటతో తడిసి పోయేవి. శరీరాలమీది ఉన్ని వస్త్రాలనూ, చర్మ వసనాలనూ తీసి అవతల పడేసేవారు. అప్పటి ఆర్య సమాజానికి పూర్తి నగ్నత అంతగా నచ్చేది కాదు కానీ, మరీ ఎండ లెక్కువైనప్పుడు నగ్నంగా ఉంటే బాగుంటుందని అనుకునేవాళ్ళు. ఏ అవాంతరాలకూ ఆస్కారాన్నీయకుండా, కేవలమూ ఆనందాన్ని మాత్రమే ప్రసాదించేది శరదృతువు. చాలా రోజులముందే శరదృతువును గడపటానికి, తమకూ, తమ పశువులకూ అనుకూలమైన ప్రదేశాన్ని ఎన్నుకునేవారు.

ఆర్యులు ముఖ్య శాఖలు (గణాలు) ఐదు. ఈ ఐదు గణాలూ కథాకాలం నాటికి అనేక గణాలుగా విస్తృతి పొందాయి. అయినప్పటికీ ముఖ్య గణాలైన – పురు, యదు, దృహ్యు, అను, మను మొదలైన గణాల గౌరవం అక్షుణ్ణంగానే వుంది. మొత్తం ఆర్యగణాల్లో పై శాఖలు గొప్పశక్తివంతమైనవికూడాను. పురుగణం సప్తసింధు (పంజాబ్) యొక్క తూర్పు ప్రదేశాల్లో పరుష్ణీ (రావీ) నదినుండి సరస్వతీ నదివరకూ వ్యాపించి ఉంది. ఈ పురుగణంలో అనేకమైన ఉపశాఖలు కూడా వున్నాయి. కృషిక, భరత, తృస్తు – ఇవన్నీ పురుగణపు ఉపశాఖలు. ఈ ఉపశాఖలమీద కూడా మూలపురుగణానిదే ఆధిక్యత ఎక్కువగా వుంటుంది. పురుగణపు పెద్దను (రాజును) అందరూ గౌరవిస్తూ వుంటారు. ఇతర ఆర్య రాజుల్లో పురుగణపు రాజుకూ, ఆ రాజ వంశానికీ ప్రముఖ స్థానం లభిస్తూ ఉంటుంది. శౌర్య, పరాక్రమాల్లో పురురాజ వంశాన్ని చెప్పే, మరో వంశాన్ని చెప్పాలి. ప్రతి పురురాజూ తన జీవితకాలంలో గొప్పగా పరాక్రమాన్ని ప్రదర్శించి తన వంశపు పూర్వౌన్నత్యాన్ని

ఉద్దీపింపచేయాలనే చూస్తుంటాడు. పరాక్రమాన్ని ప్రదర్శించడానికి అవకాశాలు కూడా బహుళంగా వున్నాయి పురు వంశానికి! సప్తసింధు యొక్క తూర్పు భాగంలో పురుగణం వుంది. ఈ పురు గణానికి ఉత్తరపు సరిహద్దులో, యమునానదికి ఆవలి భాగమంతా అసురులది.* వీరు కిరాత జాతికి చెందినవారు. ఈ కిరాతకులను జయించటం ఆర్యులకు, ఫణిజాతిని జయించినంత సులభంకాదు. ఆర్యులకూ ఈ కిరాతకులకు సదా సంఘర్షణలు జరుగుతూ వుంటాయి. ఆర్యుల రాగి ఖడ్గాలకు సంఘర్షణలు లేకపోతే ఎలా?

దృషద్వతి నదికి రెండువైపులా చాలా దూరాలవరకు పసిరిక మైదానాలు వ్యాపించి వున్నాయి. ఆ మైదానాల్లో అసంఖ్యాకంగా ఆవులూ, ఎద్దులూ, గుర్రాలు ఇతర పశువులు మేస్తున్నాయి. కొన్ని గుర్రాలు ఎర్రగా వున్నాయి. మరికొన్ని తెల్లగా వున్నాయి. ఇతర రంగుల్లోనూ కొన్ని వున్నాయి. పుష్టికరంగా అందంగా అనేక రంగుల్లోవున్న ఈ గుర్రాలు ఆర్యులకు ప్రాణ సమానం. ఆర్యులకు గుర్రాలకంటే ప్రియమైన జంతువులు మరి లేవనే చెప్పవచ్చు. ఉత్తమజాతి అశ్వాలను కలిగివున్నందుకు వారు ఎంతో గర్విస్తారు కూడాను.

వర్షఋతువులో బృషద్వతి కూడా తప్పకుండా భయంకర రూపాన్ని దాలుస్తుంది. కానీ, అది శరదృతువు. నది తన ఆశ్రితులకు ఏ విధమైన చెరుపూ చేయకుండా సౌమ్యంగా పారుతోంది. ప్రవాహానికి దగ్గరలోనే క్రొత్తగా నిర్మించుకున్న యిండ్లు కొన్ని వున్నాయి. అక్కడే అడవిలో లభించిన ఆకుల్తో, కర్రలతో నిర్మించుకున్నారా గృహాలను, గృహాలకు చుట్టూ చెక్కల్తో ఎత్తైన గోడల్ని కట్టుకున్నారు. రాత్రిపూట సింహాలూ, పులులూ పశువుల్ని ఎత్తుకుపోతూంటాయి. అందువలన బయటి చెక్కగోడల్ని కొంత బలంగానే నిర్మించు కున్నారు. అక్కడ మాత్రం దృషద్వతి నిజంగానే దృషద్వతి! (రాళ్ళతో నిండినది) ఇంకొంచెం ముందుకుపోతే రాళ్ళు తగ్గి ప్రవాహం సాఫీగా వుంటుంది. అక్కడికి బృహత్ పర్వతం (హిమాలయం – కథాకాలంనాటికి హిమాలయానికాపేరు రూఢికాలేదు. కనుకనే బృహత్ పర్వత మని వాడడం జరిగింది) ఏమంత దూరంకాదు. కాని, ఆర్యులకా పర్వతంతో సంబంధమేముంది?

వేలసంఖ్యలో వున్న పశువుల్ని, దృషద్వతి తీరంలో బహుదూరం వరకూ వ్యాపించి ఉన్న గృహాలనూ చూస్తూనే అది సాధారణ ఆర్యగణపు గ్రామం కాదని తెల్సుకొనవచ్చును. పురుగణ నాయకుడు పురుకుత్సుడు అక్కడికి తన పరివారంతో వేంచేశాడు. పురుకుత్సుడివెంట పశువులు, పురుషులు అధిక సంఖ్యలో ఉండడం సహజమైన విషయమే! ఆ గ్రామంలో యువకులు అధికంగా వున్నారు. స్త్రీలూ వున్నారుగానీ చాలా తక్కువ!

---

* వీరు ప్రస్తుతపు నేపాల్ వాసులైన గూర్ఖాలకు అత్యంత ప్రాచీనులు.

# లోకసంచారి

(ఘుమక్కడ్ శాస్త్రం)

# మా మాట...

మనిషి మనోపరిధి విస్తృతం కావాలంటే, అనుభవజ్ఞానం కలగాలంటే, చారిత్రక భౌగోళిక జ్ఞానం కావాలంటే ప్రకృతి సౌందర్య వీక్షణ చెయ్యాలంటే, మరో మనిషిని సరిగా అర్థం చేసుకోవాలంటే, ప్రజల సమస్యలను, కష్ట సుఖాలను తెలుసుకోవాలంటే, వివిధ భాషాజ్ఞానం కలగాలంటే, లోకజ్ఞానం పెంపొందాలంటే లోకసంచారం చెయ్యాలి. అలా యెందరో పూర్వం చేశారు. ప్రస్తుతం చేస్తున్నారు, ముందుకూడా చేస్తారు.

అలా చేసిన కొలంబస్ అమెరికా కనిపెట్టాడు. వాస్కోడిగామా ఇండియా కనిపెట్టాడు. ఫాహియాన్, హుయాన్‌సాంగ్‌లు భారతదేశం వచ్చి భారతీయ జీవన స్మృతులను రచించారు.

బుద్ధుడు ముందు లోకసంచారియై తర్వాత సత్యజ్ఞానం సాధించాడు. అసలు బౌద్ధ మతానికీ దేశాటనకీ గరిష్ఠ సంబంధం వుంది. బౌద్ధ పరివ్రాజకులనేకమంది చీనా, జపాను, సింహళం వగైరా దేశాలెన్నో పరిభ్రమించి బౌద్ధమత విశేషాలను వ్యాపింపచేశారు. అశ్వఘోషుడు, బాణుడు, కాళిదాసు – ఒకరేమిటి గొప్ప కవులందరూ గొప్ప లోకసంచారులు. కాళిదాసు దేశమంతా తిరిగి హిమాలయ శోభను దర్శించి ఉండకపోతే హిమగిరుల సౌందర్యాన్ని అంత చక్కగా వర్ణించగలిగి ఉండేవాడా!

ఇందరిమాట ఎందుకు, ఈ గ్రంథకర్త రాహుల్జీ దేశ విదేశాటన చేసియుండకపోతే అనుభవజ్ఞాన పూర్ణములు, పరిశోధనాత్మకములైన శతాధిక గ్రంథాలు రచించి ఉండ గలిగేవాడుకాడు గదా? టిబెట్టునుండి పురాతన భారతీయ సంస్కృతికి, ముఖ్యంగా బౌద్ధ మతానికి చెందిన అమూల్యమైన అనేక వ్రాత ప్రతులను తీసుకువచ్చాడు రాహుల్. అంటే, అది ఆయన లోకసంచార ప్రవృత్తి ద్వారానే కదా సాధ్యమైనది.

లోకసంచార తత్వానికి సంబంధించిన ఒక శాస్త్రాన్ని రచించడమన్నది పూర్వం జరుగలేదు. 1946 లో యీ గ్రంథ రచనచేసి రాహుల్‌జీ ఆ కొరతను తీర్చారు.

– ప్రకాశకులు

---

వివరణ : మూలంలోని 'ఘుమక్కడ్' అన్న పదానికి తెలుగులో 'లోకసంచారి' అని వాడాము.

# అంకితం

గురువర్యులు

**కొమ్మరాజు కృష్ణమూర్తిగార్కి**

**– ఆలూరి భుజంగరావు**

# 1. అథాతో లోకసంచార జిజ్ఞాస!

లోకసంచారులకూ ఓ తత్వశాస్త్రం ఉంటే బావుంటుందనిపించింది. కనుకే ఈ శాస్త్ర గ్రంథాన్ని రచించడానికి పూనుకున్నాను. మరి, రచించేది శాస్త్ర గ్రంథం అయినప్పుడు, ప్రాచీన శాస్త్రకారు లనుసరించిన మార్గాన్ని నేనూ అనుసరించక తప్పదు! అందుకు పాఠకులు కోపించరాదు! శాస్త్రకారులు తమ గ్రంథాన్ని ప్రారంభించేప్పుడు వ్యక్తికి, సమాజానికి, సర్వ ప్రపంచానికి హితకరమైన ఏదో ఒక పదార్థాన్ని గురించిన జిజ్ఞాసను వెలిబుచ్చడం ఆచారం! వ్యాసుడు తన గ్రంథారంభంలో బ్రహ్మను గురించి జిజ్ఞాస వెలిబుచ్చాడు. మరి అతడి దృష్టిలో బ్రహ్మ సర్వశ్రేష్ఠమైన పదార్థం! అయితే అతడి శిష్యుడు జైమిని బ్రహ్మకు మొండిచెయ్యి చూపించాడు. ధర్మానికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చాడు. ఒక్క జైమినేకాదు, షట్ఛాస్త్రకారులూ, ఆస్తిక ఋషులూ – ఎందరో బ్రహ్మను త్రోసిరాజన్నారు!

నా దృష్టిలో, ప్రపంచంలో సర్వ శ్రేష్ఠమైన పదార్థం లోకసంచారం! ఈ ప్రపంచాన్ని పుట్టించేవాడు, భరించేవాడు, నాశనంచేసేవాడు బ్రహ్మేనని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. నన్నడగమంటే, అసలు బ్రహ్మ అనేవాడు ఒకడు వున్నాడా? ఉంటే, అతడి ముక్కు ఎలా వుంటుంది? ముఖం ఎలా వుంటుంది? అని నిలదీసి అడుగుతాను! బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు – వీళ్ళని కాసేపు అవతల కూచోపెడదాం! సర్వకాలాల్లోనూ, సర్వస్థితుల్లోనూ ఈ ప్రపంచాన్ని ధారణ చేసేవారు లోకసంచారులని నేనంటాను!

అనాది మానవుడు నిఖార్సయిన లోకసంచారి. ఆకాశంలో పక్షులెలా స్వేచ్ఛగా విహరిస్తున్నాయో, అలాగే ఆనాటి మానవుడు ప్రపంచం అనే బృహదాకాశంలో విహరిస్తుండేవాడు. ఇల్లూ, వాకిలీ, పొలమూ – పుత్రా అనే బంధనాలేవీ ఉండేవికావు అతడికి! ఇవ్వాళ ఇక్కడవుంటే, రేపు ఇంకోచోట!

ఈ రోజుల్లోనూ ఆజన్మ లోకసంచారులు ఉన్నారు. వీళ్ళవల్ల ఆధునిక సమాజానికి యెంతో ఉపకారం కూడా జరిగింది. అయితే, లోకసంచారుల సత్కృతుల్ని, గొంతులు చించుకుని తమవని చెప్పుకునే స్థావరపక్షులూ కొందరున్నారు. ఈ స్థావరపక్షుల కాకిగోలల్లో

ప్రజలు సత్యాన్ని తెల్సుకోలేకపోతున్నారు. ఈ స్థావరులే, ఈ గానుగెద్దులే ప్రపంచాన్ని ఉద్ధరించారని భ్రాంతి చెందుతున్నారు అందరూ! ఈ శతాబ్దపు మహా విజ్ఞాని డార్విన్! జీవోత్పత్తిని గురించి, పరిణామ శాస్త్రాన్ని గురించి అతడు చేసిన పరిశోధనలు తిరుగులేనివి. డార్విన్ పరిశోధనల కారణంగా ఆధునిక విజ్ఞానశాస్త్రమే దిశాపరివర్తన చేసుకుంది. కానీ, డార్విన్ ఆజన్మ లోకసంచారియని ఎందరికి తెల్సు? అతడలా లోకసంచారి కాకపోతే ఈ పరిశోధనలు చేయగలిగేవాడేనా?

మానవుడు స్వయంగా లోకసంచారి కానవుసరంలేదు; గ్రంథాలవల్ల ప్రాపంచిక పరిజ్ఞానాన్ని పొందవచ్చునంటారు కొందరు. కొంతవరకూ యాత్రాసాహిత్యంవల్ల జ్ఞానోపార్జన చేయవచ్చని నేనూ వప్పుకుంటాను. అయితే సాహిత్యం వల్ల పొందే యాత్రానుభవం అత్యల్పం! హిమాలయ పర్వతాల్ని ఫొటోలోచూసి, దేవదారు వనాల్ని, హిమాచ్ఛాదిత పర్వతపంక్తుల పరమ సౌందర్యాన్ని, సౌరభాన్ని, చల్లదనాన్ని అనుభూతికి తెచ్చుకోగలమా? తెచ్చుకోలేమని సమాధానం చెప్పుకోకతప్పదు. యాత్రా సాహిత్యంవల్ల పొందే యాత్రానుభవమూ అలాంటిదే! లోకసంచారి ఈ పృథ్విని అంగుళాంగుళము, తన పదతలంతో స్పర్శిస్తాడు. దివ్యానుభూతుల్ని పొందుతాడు. ఆ అనుభూతులు యాత్రాసాహిత్య పాఠకుడికి ఎన్నటికి లభ్యం కావన్నది నిర్వివాదం: అంతమాత్రానికి యాత్రా సాహిత్యం నిష్ఫలమని నేనను! గ్రుడ్డివానికంటే మెల్లకంటివాడు మేలు! మానవుడు స్వయంగా లోకసంచారి కాలేకపోవచ్చును. కానీ, లోకసంచారి సృజించిన సాహిత్యాన్ని చదవడం వల్ల తనూ లోకసంచారి కావాలన్న ప్రేరణను పొందగలడు!

సరే, ప్రపంచంలోకల్లా సర్వశ్రేష్ఠమైనది లోకసంచారం అని నేనంటున్నాను. ఏమిటంత గొప్పతనం లోకసంచారుల్లో ఉంది? ఈ ప్రపంచాన్ని ఇంతగా అభివృద్ధికి తీసుకువచ్చింది కేవలం లోకసంచారులే! అనాది మానవుడు లోకసంచారి. అతడు ఏ చెట్టుక్రిందనో, చెరువుగట్టునో ఇల్లు కట్టుకుని స్థిరనివాసిగా ఉండినట్లయితే, ఇప్పటికి మానవులు పశు ప్రాయులుగానే ఉండేవారు. మానవసమూహాలు నిరంతరం ఒకచోటినుండి మరొకచోటికి ప్రస్థానాన్ని గావిస్తూవుండేవి. ఒక మానవ సమూహాన్ని మరో మానవ సమూహం కల్సుకోవడం జరిగేది. వారినుంచి వీరూ, వీరినుంచి వారూ అనేక విషయాలను తెల్సుకుంటూ ఉండేవారు. ఈ సమూహాల మధ్య భయంకరమైన యుద్ధాలు జరిగేవి. రక్తపుటేరులు పారేవి. అనాది తిరుగుబోతులైన ఆర్యులు, శకులు, హూణులు మానవరక్తాన్ని తర్పణచేస్తూ, నాగరికత అనే మహామార్గాన్ని నిర్మించారు. అయితే, చరిత్ర గ్రంథాల్లో వీరిని గురించిన వివరణ అంతగా లభించదు. కానీ, లోకసంచారులైన మొగలులు మానవనాగరికతకు ఎంతటి దోహదం చేశారో మనందరికీ తెల్సు. పశ్చిమదేశాల్లో ఆధునిక

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Divodasu+Lokasanchari**

* * *